

రెబ్బెనలో బజ్జీల షాపు వద్ద కోవ లక్ష్మిని గెలిపించాలని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి కూతురు కోవ మాన్విత




వాంకిడి : కోవలక్ష్మిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ హివ్రే ప్రవీణ్‌కుమార్ ,నాయకులు



జైనూర్‌లో మాట్లాడుతున్న అన్నాభావు సాటే మనుమడు సచిన్‌భావు సాటే

# అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యం



కెరమెరి: గోయగాంలో ప్రచారం చేస్తున్న మండల కోఆప్షన్ సభ్యుడు ఆతీఫ్



రెబ్బెన లో బీఆర్ఎస్‌లో చేరిన దుర్గరావు-వరలక్ష్మి దంపతులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి కోవ లక్ష్మి

- మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అరిగేల నాగేశ్వర్ రావు
- పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు
- రెబ్బెన మండల కేంద్రంలో కోవ లక్ష్మి కూతురు కోవ మాన్విత విస్తృత ప్రచారం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 22: అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. బుధవారం పట్టణంలో మైనార్టీలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అరిగేల నాగేశ్వర్ రావుతో కలిసి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మైనార్టీలు కోవ లక్ష్మికి సంపూర్ణ మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ఆకర్శితులై పార్టీలో చేరిన వారికి ఆమె కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోవలక్ష్మి మాట్లాడుతూ, ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని మైనార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపినందుకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ హాల్‌తోపాటు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఓటింగ్ మిషన్‌లో సీరియల్ నంబర్ 4 కారు గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, అబ్దుల్లా, ఎండీ సల్మాన్ ఖాన్, ఎండీ ఆఫ్జల్,ఎండీ ఆరిఫ్ బీఆర్ఎస్ మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

**● మరోసారి ఆశీర్వదించాలి**

తిర్యాణి.నవంబర్ 22: ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే గ్రామాల అభివృద్ధే ఎజెండాగా పని చేస్తానని బీఆర్ఎస్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. మండలంలోని నాయకపుగూడ, ఎలకచెట్టుగూడే ం, రాళ్లకన్నేపల్లి, గడలపల్లి, కొరెంగగూడేం తదితర గ్రామాల్లో నిర్వహించిన పార్టీ గ్రామ స్థాయి విస్తృత సమావేశాలకు ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్, తన సోదరీ మర్సుకోల సరస్వతితో కలిసి హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చారని, ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా సేవలందిస్తానన్నారు. ఆసిఫాబాద్ సర్పంచ్, తిర్యాణి ఎంపీపీగా, ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్‌పర్సన్‌గా ఇలా అనేక పదవులు చేపట్టి సేవలందించినట్లు తెలిపారు. ఆనాడు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేశారు. రాజకీయాలను ప్రజాసేవకే వినియోగించాను తప్పా ఏనాడు ప్రజలకు తలవంపులు తెచ్చేపని చేయలేదని ఆమె పేర్కొన్నారు. అనంతరం 50 మందికి పైగా యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఆయా గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మార్నేని మధూకర్,ఆత్రం సక్కు యూత్‌ఫోర్స్ జిల్లా అధ్యక్షుడు ఆత్రం వినోద్,తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు,బీఆర్ఎస్ నాయకులు బుర్స పోచ య్య,ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్, రైతు బంధు మండలాధ్యక్షుడు శంకర్ గౌడ్,సర్పంచ్‌ల సంఘం జిల్లా, మండలాధ్యక్షుడు మడావి గుణవంతరావు, కుర్సెంగ బాదిరావు, బీఆర్ఎస్ నాయకులు ముత్యం రాజయ్య, హన్మండ్ల,శంకరయ్య, కిలిశెట్టి శంకరయ్య, శామనపల్లి బ్రహ్మం,ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**● బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి**

వాంకిడి,నవంబర్ 22 : మండలంలోని గ్రామాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు అండగా నిలిచి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఖమాన ఎంపిటీసీ హివ్రే.ప్రవీణ్ కుమార్ కోరారు. కోవలక్ష్మి గెలుపు కోస ఇంటింటా పార్టీ శ్రేణులతో కలిసి లోబడే వాడ, పోచమ్మ వాడ, బెస్త వాడల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ప్రజలను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు శ్రీకాంత్, భీంమ్ రావు, శ్రీనివాస్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**● బీఆర్ఎస్‌ను ఆదరించాలి**

జైనూర్ నవంబర్ 22: బీఆర్ఎస్‌ని తెలంగాణ ప్రజలు ఆశీర్వదించాలని సాహిత్య రత్న అన్నా బహుసాటే మనవడు సచిన్ భావు సాటే మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ ఏదో ఒక సంక్షే మ పథకం అందుతుందని ఆయన గుర్తుచేశారు. 30న జరిగే ఎన్నికల్లో ఆసిఫాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి కారు గుర్తుకు ఓటు వేసి దళిత సమాజంతో పాటు నియోజకవర్గంలోని ప్రజలందరూ బీఆర్ఎస్‌కి మద్దతు ఇచ్చి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల్, సహకార చైర్మన్ కోడప హన్ను పటేల్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు మడావి భీంరావ్, ఎంపీటీసీల ఫోరం మం డలాధ్యక్షుడు కుమ్ర భగ్వంత్‌రావ్, స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ మెస్రం పార్వతీ లక్ష్మణ్, కుమ్ర కేశవ్‌రావ్, సిద్ధార్థ సోన్ కాంబ్లే, దత్త మవాలే,అంకుశ్, సతీశ్ ముండే. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెస్రం అంబాజీరావ్,పవ్ జన్నావార్, గేడాం లక్ష్మణ్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**● కోవ లక్ష్మిని గెలిపించాలని విస్తృత ప్రచారం**

రెబ్బెన, నవంబర్ 22: ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మోజార్టీతో గెలిపించాలని మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామ గ్రామాన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి వాల్ పోస్టర్స్ వేస్తు, బ్యాలట్ పేపర్ నమూనా పత్రాలు పంచుతూ ఇంటింటికీ వెళ్లి కోవ లక్ష్మిని గెలిపించాలని కోరారు.

**● పథకాలను చూసి ఓటెయండి**

రెబ్బెన, నవంబర్ 22: బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చుసి ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి కుతురు కోవ మాన్విత అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ అమలు చేస్తున్న పథకాలు, మ్యానిఫెస్టోలోని పథకాల గురించి వివరిస్తూ, బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి చేసిన అభివృద్దిని చుసి గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**● గ్రామాల్లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం**

కెరమెరి, నవంబర్ 22: బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, నా యకులు గ్రూపులుగా ఏర్పడి బుధవారం సాకడ, గోయ గాం, కొటారి, తదితర గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే కలిగే ప్రయోజనాలు, కాం గ్రెస్ వస్తే జరిగే నష్టంపై ప్రజలకు వివరించారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

**● బీఆర్ఎస్‌లో చేరిన యువకులు**


కెరమెరి, నవంబర్ 22: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన యువకులు బుధవారం వైస్ ఎంపీపీ సయ్యద్ అబూల్ కలాం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యపడుతుందన్నారు. ఎన్నికలు రాగానే గ్రామాలో కనిపించే నేతలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, రాబోయేఎన్నికల్లో అందరూ సమష్టిగా పని చేసి బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

**● బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి**

రెబ్బెన, నవంబర్ 22: బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రాత్రి రెబ్బెనకు చెందిన వరలక్ష్మి-దుర్గరావు దంపతులతో పాటు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై బీఆర్ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నరన్నారు. బీఆర్ఎస్‌లో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి మంచి భవిషత్తు ఉంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు క్షేత్ర స్థాయిలో కష్టపడి బీఆర్ఎస్ గెలుపున్కు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



తిర్యాణి : నాయకపుగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి



కెరమెరి: వైస్ ఎంపీపీ సయ్యద్ అబుల్ కలాం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు



గోలేటిటౌన్‌షిప్ డీ టైప్ క్వార్టర్స్‌లో ఓటు అభ్యర్థిస్తున్న గోలేటి సర్పంచ్ పొటు సుమలత